ఉగాదికానుకలు-౨

నట్టి లక్ష్మీనరసింహము గారు

ఇప్పటికిఁ దొమ్మిదమాటు లైనది; ఇది పదియవమాటు: భారతీబాయి వీథి తలుపు తీసి మరల బయటికిఁ దొంగిచూచినది. పిల్లలను బరుండఁబెట్టిన వెనుక ఆమె యట్లు తలుపుతీసి చూచుచునే యుండెను. వీథిలోని స్తంభపుదీపము మసకవారి, యాఫాల్గుణబహుళత్రయోదశి చీఁకటిలో నేమియు స్పష్టముగాఁ గనఁబడనీయలేదు. అయిన నేమి? కన్నులు నిరర్థకములైనయెడల చెవులున్నవి గదా? అడుగుల సవ్వడగునేమో యని యామె చెవులు నిక్కించి వినెను.

పదిగంటలరాత్రి కావచ్చినది. ఆతురము మారి యారాటములోనికి దిగి, యారాటమిప్పుడు భయముగాఁ బరిణమించుచుండెను. ఏమైనాఁడు తన మగఁడు?

ఉదయమున పదిగంటలకే భారతీబాయి భర్త, గదాధరదాసు బాబు, బయలుదేరి వీథిలోనికి వెళ్లినాఁడు. "ఉద్యోగాన్వేషణార్థ"మని యతఁడు భార్య మొగము చూచి, వెడనవ్వు నవ్వి, వెడలెను. వెళ్లినవాఁడు మరలి రాలేదు సరిగదా, యేమైనాఁడో కబురును లేదు. భారతి మంచి ధైర్యవతి. పేదఱికమువలని యిబ్బందులును, చిక్కులును సహజమైన యామె శరీరబలమునుగాని, మనోదార్ఢ్యమునుగాని తగ్గింపఁజాలవాయెను. అట్టి నిబ్బరము గలదియు నేటిరాత్రి కలవరపాటు చెందసాగినది. ఇరువురు పిల్లల ముద్దుమాటలు వినుచు దుఃఖమునణఁచి నవ్వుపెదవులతోఁ బగలెల్లను గడిపినదికాని, యిప్పుడు గుండె బరువుతో బితుకుబితుకు మనుచుండెను. మాజరికి గౌను గుడ్డయు, మదనునికి బూరయు, ఉగాది కానుకలు కొనిపెట్టుట యెట్లన్నది కాదు; అంతకంటె హెచ్చు బితుకు. ఇంతయాలస్యము భర్తయెన్నఁడును జేయలేదు; పదిగంటలరాత్రియైనను రాలేదేమి?

వ్యాసకర్త

నిట్టూర్పుపుచ్చి, కొంచెము [illegible], "పది నిమిషములలో వారు రానియెడల, ఏమైనను చేయవలెను" అని యామె తనలో ననుకొన్నది. ఏమిచేయుటో మాత్రము తోఁచలేదు. పోలీసువారికి తెలియఁజేయుట యొకటి యున్నది. "పదినిమిషములు" అని నోటిలో గొణుఁగుకొనుచు, ఆమె లోనికిఁ బోవఁబోయెను.

ఇంతలో, దగ్గఱపడుచున్న యడుగుల చప్పుడు వినఁబడినది. ఆయనకారేమోయని భారతి ప్రాణములు బిగియఁబట్టి, నిదానముగా వినుచుఁ జీఁకటిలోనికిఁ బాఱఁజూచెను. దీపపువెలుతురులోనికి రాఁగానే భర్తయన్న నిశ్చయము కలిగి, యామె హృదయమునుండి దీర్ఘనిశ్వాసము వెలువడినది.

కష్టముతోఁ గాళ్లీడ్చుకొనుచు గదాధరుఁ డిల్లు చేరెను.

భారతి చేరవచ్చి, చేయూత యిచ్చి "ఆయాసముగా నున్నదా?" అని యడిగినది.

"ఆయాసముగా నున్నదా?"

"అవును; కొద్దిగా," అని దౌర్బల్యము తెలుపు చిఱునవ్వుతో గదాధరుడు లోనికి ప్రవేశించి, భార్యతోనకోటు తీయుచుండగా నామెతో "ఇంత యాలస్యమగునని నీకు కబురు పంపక లేకపోయితిని. ఏమియనుకొంటివో," అని యేమో చెప్పబోయెను.

భారతి యడ్డువచ్చి "మీరు సురక్షితులై వచ్చినారు; అదియే చాలును. భోజనము కాలస్యమైనది; మఱి రండు," అని భోజనశాలకు దారితీసినది.

వంటయిల్లే వారి భోజనశాల. పీటమీద గదాధరుడు చతికిలబడెను. భారతి పొయ్యికడకు వెళ్లినది. భర్త యేమో చెప్పదలచుకొన్నారని యామె యెఱుంగును. అయినను, వివేకవతి కావున దొందరపెట్టి యేమియును ప్రశ్నింపక, "రొట్టెలు కొంచెము వెచ్చపెట్టువఱకు నాగుదురా? లేక, యాకలి యగుచున్నదా?" అని మాత్రమే యడిగినది.

"నీవేమియు తొందరపడకు. ఆకలియంతగా లేదు. ఆఱు, ఏడుగంటలవేళను కొంచెము రొట్టెయు కాఫీయు పుచ్చుకొంటిని," అని గదాధరుడు గోడకు చేరగిలబడి, రెండుకణతలను బొటనవ్రేళ్లతో నొక్కిపట్టి, కన్నులు మూసికొనెను.

కొంతసేపు నిశ్శబ్దము. ఆ తరువాత—

"భారతి, పని దొరకినది. గొప్ప యుద్యోగము కాదు; శాశ్వతమైనదియు కాదు; మున్నాళ్ల ముచ్చటగానే యనుకొందును." అని గదాధరుడు గద్గద కంఠముతో నాగెను.

తత్క్షణమే భారతి భర్తపార్శ్వమును జేరి, కంఠము కౌగిలించుకొని, "అయ్యో! ఏల విచారించెదరు; ధైర్యము వహింపుడు," అని యతని చెవిలో బలికెను.

గదాధరదాసు బాబు చరిత్ర యంతగా నసాధారణమైనది కాదు. ధనికుని యింటి యేకపుత్రుడగుటచేత జిన్నతనము ముద్దుముచ్చటలతో గడచినది. ఇరువది యేండ్లు యీడున నతని తండ్రి హఠాత్తుగా మరణించెను. అప్పటికే యాస్తికంటె హెచ్చుగానున్న సంగతి యప్పుడు లోకమునకు వెల్లడి యయినది. తండ్రి యనంతరము తల్లి మూడుమాసములు జీవించెను. అతనికి మిగిలినవారు భార్య భారతి, మూడేండ్ల మంజరి, చంటి బిడ్డడు మదనుడు.

జీవనోపాధి నిమిత్తము గదాధరుడు ప్రయత్నింపవలసివచ్చెను. స్నేహితుల సిఫారసుల మూలమున నతని కొక కంపెనీలో సెక్రటరీపని దొరకినది. అతని బుద్ధి వ్యాపారవిషయములలో నంతగా రాణించినది కాదు. కంపెనీ రెండేండ్లలో దివాలా తీసినది.

అప్పటినుండియు గదాధరుని కుటుంబమునకు జెడు దినములు ప్రారంభమైనవి. వ్యవహారజ్ఞానము చాలనివాడని యతనికి శాశ్వతోద్యోగ మెచ్చటను లభింపకుండెను. పదిదినములు పనియున్న పక్షమునకు, మాసముదినములు ఉద్యోగాన్వేషణము. ఇట్లతికష్టముమీద సంవత్సరము గడచినది. కొద్ది గొప్ప మున్ను కూడబెట్టుకొన్న ధనమెల్ల వ్యయమయ్యెను. ఇప్పటికి నెలయయి పని

యన్నమాట లేదు. ప్రయత్నములెల్ల నిష్ఫలములు కాఁగా గదాధరుఁడు విసుగుపుట్టి, యెట్టిపనియైననుసరియే యొప్పుకొనవలయునన్న నిశ్చయముతో నాఁటియుదయము బయలుదేఱెను.

నిశ్చయప్రకారము పని యెట్టిదో యొకటి కుదుర్చుకొనియే వచ్చినాఁడు.

డగ్గుత్తుకపడిన గొంతుక సరదుకొని యతఁడు, "భారతీ, నాకిప్పుడు దొరకిన పని వేణునాథబాబు కంపెనీలో." అనెను.

"అయ్యో!" అన్నది భారతి.

"నీవు విచారింతువని నేనెఱుఁగుదును. అయినను, వేణునాథబాబు కన్నుల యెదుట నేను పడవలసిన యవసరము లేదు. నాస్థితిలో నున్న వారికి దర్శనమిచ్చునంతటి సామాన్యుఁడు కాఁడతఁడు; మహాభాగ్యవంతుఁడై నాఁడు."

భార్య యేమి మాఱు పలుకునో యని గదాధరుఁడాగెను. ఆమె యేమియుబదులుచెప్పక, చూపులు త్రిప్పుకొని, కొద్దిగా నిట్టూర్చినది. వేణునాథబాబునామము తన భర్తకు విషప్రాయమని యామె యెఱుఁగును. కారణము భర్తయే తనతోఁ జెప్పియుండెను. గదాధరునితండ్రి భాగ్యవంతుఁడైయున్న కాలమున నతని ముఖ్యస్నేహితుల లోని వాఁడు వేణునాథబాబు. అట్టివాఁడు గదాధరునితల్లి లేమి కల్గి చేయిచాఁచినను సాయము చేయలేదు; ఎట్లున్నారో యని యాకుటుంబమువైపునఁ గన్నెత్తియుఁ జూడలేదు. "మలమల మాడి చత్తునుగాని యాదౌర్భాగ్యుని సాయమెన్నఁడును గోర"నని గదాధరుఁడు కోపమునఁ బలుసారులుపలికియుండెను. ఆవేణునాథబాబు కంపెనీలోనే యిప్పుడుపనికిఁ గుదురుకొనవలసి వచ్చినది, పాపము!

"అది యొక్కటియే నాకు గతిగాఁ గనఁబడినది. ఇదివఱకే యాకంపెనీలో—"

"ఎట్లు కుదురుకొనఁ గలరు? మనసొప్పవద్దా?"

"మనసొప్పనియెడల కడుపే యొప్పించును. కాని యిదివఱలోఁ బ్రయత్నించినను నిష్ప్రయోజనకరమైయుండును. పనియొకటి యీనాఁడే యక్కడ ఖాళీ వచ్చినది. ఆసమయమునకే నేనచ్చటికి వెళ్లుటయుఁ దటస్థించెను." అని గదాధరుఁడు వెడనవ్వుతో, "నూఱేండ్లాలోచించినను నాకు వారిచ్చిన యుద్యోగమేమో నీవు చెప్పలేవు," అనెను.

"నీచమైనదా? కష్టమైనదా?"

"నేఁటి నా యనుభవముఁ గూర్చి విన్న వెనుక, కడుపుకక్కుర్తిని మనుష్యు లెట్టిస్థితిలోనికి రావచ్చునో నీకు బోధపడును. అవమానకరమగు నాకథ నీముఖము చూచుచు చెప్పలేను; దూరమునఁ గూర్చుండుము." అని గదాధరుఁడు చూపులు నేలవ్రాలిచి, వృత్తాంతము సవిస్తరముగాఁ దెలిపెను.

* * * *

కిసిమిసుపండుగకు ముందటిరాత్రి కిసుమిసుదేవత మనుష్యరూపమున వచ్చి, చిన్నపిల్లలకు బొమ్మలు మొదలగు నాటవస్తువులను కానుకతెచ్చి యిచ్చుచుండు నన్న గాథ క్రైస్తవులయం దున్నది. కలకత్తాలోని యొకపెద్ద యింగ్లీషుకంపెనీవారు తమ షాపునందుఁ బలుగాథ యుపయోగపఱచి, కిసుమిసు పండుగకు వారము దినములు ముందు నుండి, మంచువంటి తెల్లగడ్డముగల వృద్ధశ్వేతముఖుని చేత కిసుమిసుదేవత వేషమువేయించి యతఁడు దొరపిల్లల కాటవస్తువు లమ్మునట్లు నియమించు చుండిరి. కిసుమిసు దేవతయే స్వయముగా కిసుమిసుకానుక లిచ్చుచున్నాఁడని దొరపిల్లలు గుంపులు కట్టి వచ్చుటచేత ఆ షాపువారికి విశేషలాభము కలుగుటచూచి, వేణునాథబాబు కంపెనీవారు తమ బొమ్మలషాపులో నట్టి యుపాయమే యొకటి పన్నిరి. ఉగాదిపండుగకు వారము దినముల ముందునుండి, సొగసరియగు పడుచువాని చేత ఉగాదిదేవత వేషమువేయించి, యాదేవత యుగాదికానుకలు పిల్లలకిచ్చుచున్నట్లు ప్రకటింపఁగా, నాగరకము గల గొప్పయిండ్ల వంగదేశపు పిల్లలు గుంపులుకట్టి యచ్చటి యాటవస్తువులకొఱకు వచ్చుచుండిరి. ఇట్లు మూఁడు సంవత్సరములై జరుగుచుండెను. ఆయేఁడు వారి షాపులో ఉగాదిదేవత వేషము వేసినవానికి హఠాత్తుగా తీవ్రమైన

జ్వరము వచ్చినది. మఱిమూఁడుదినములకుఁగాని యమ్మకములు ముగియవు. క్రొత్తయుగాదిదేవతకొఱకు షాపు వారు వెదకుచున్నసమయములో గదాధరుఁడుపనికొఱకు వెళ్లుట జరిగినది. రూపసియని షాపుపెద్ద యతనికి వెంటనే యుద్యోగ మిచ్చెను. నాటకములోని రాజువేషము నలె తలపాగైయుగాదిచిహ్నముగా వేఁపపువ్వులును,మామిడి పిందెలును కుచ్చుగా నమర్చియున్న జలతారు కుళ్లాయి ధరించి కుర్చీమీఁద గూర్చుండి, యాటవస్తువులను గొనుటకు వచ్చెడి బాలికాబాలురతోఁదదనుగుణ్యమైనసంభాషణముచేయుచు, ప్రొద్దుట నుండి రాత్రి తొమ్మిదిగంటల వఱకును కథ నడపవలెను.

* * * *

"ఉదరనిమిత్తం బహుకృత వేషం" అని గదాధరుఁడు ముగించెను.

"అయ్యో! ఎంతకష్టము!"

"కష్టమే; నీచమే. కాని, యీపనికి నాకు దినమునకు నాలుగురూపాయీల కూలి నిత్తురు. మధ్యాహ్నమున తిండి, సాయంకాలమున కాఫీయు దొరకును. నా పనియేమో విన్నావుగదా; ఇప్పు డేమందువు?"

మగనిప్రక్కకు మరలఁజేరి భారతి, "మీ వంటి ధైర్యవంతులు లేరందును," అని కన్నుల నీరు నించెను.

"ధైర్యమున కేమున్నది? ఆవేషమున నన్నెవ్వరును పోల్చుకొనలేరన్న నిబ్బర మొకటియున్నది. ఆపైని, అమ్మకమగుచున్నంతసేపును సిగ్గుపడుటకైనను దెబ్బి యుండదు. నామాట కేమి? నేనీపనిచేయుట నీకవమానకరముగాఁ దోఁచుచుండలేదుగదా?"

"లే కేమి? అన్యాయమానకరమే." కాని, భారతి తన నిజమైన యూహ వెల్లడిచేయక, యనుచిత మనునది యందేమియు లేదనియే సరదిచెప్పెను. "పిల్లలకు సంతోషము కలిగించుపని; సంతోషకరమైన పని; అన్యాయము లేనిపని;"—ఇవి యామె యుపయోగించిన వాక్యములు. మధ్యాహ్నభోజనము షాపులో సరియైనది పెట్టరేమో యన్నవిషయ మొక్కటియే తన యసంతృప్తికారణముగా నామె పలికెను. "ఉగాదిపండుగకు లోపుగా మీరింటియొద్ద భోజనము చేయరు కాఁబోలు?" అనియామె తటాలున భర్తపార్శ్వమును విడిచి, రొట్టెలుతెచ్చు మిషతో ప్రొయ్యికడకు వెళ్లెను. లేనియెడల, దుఃఖ మాఁపుకొనుటకు దారి కనఁబడలేదు, పాపము!

రొట్టెలు తినుచు గదాధరుఁడు, "పిల్లలకు బొమ్మలు కొనుటకై షాపులోనికి నాపూర్వపరిచితు లనేకులు వచ్చిరి గాని, వారెవ్వరును నన్నుఁబోల్చుకొనలేదు" అన్నమాటకు మరల దుఃఖము ముంచుకొనివచ్చిన ట్లయినది భారతికి! పాపము! భర్తకెంతటి కష్టస్థితి!

"భారతీ, పిల్లల యాటవస్తువుల నిమిత్తము మనవారెంత ద్రవ్యము తగుఁలబెట్టుచున్నా రనుకొంటివి! అయ్యో, మన మంజరికిని, మదనునికిని ఉగాదికానుక ఒకటియు కొనిపెట్టలేనుగదా యను చింతయేయొరుల పిల్లలచేతులలో బొమ్మలు పెట్టుచున్నప్పుడెల్ల నన్నుఁ బీడించెను. అప్పుడు నాకు జగత్తంతయు నొక చిత్ర నాటకమని తోఁచినది. వేషమువేసి కూర్చున్న యుగాది దేవతగానికి పిల్లలున్నారేమో, యుగాదికానుకలు వారికి కావలయునేమో యని యెవ్వరు నాలోచింపరుగదా!"

ఆమాటలకు భారతి దుఃఖప్రవాహము గట్లుతెగఁ గొట్టుకొని రావలసినదే. బలమైన మనోదార్ఢ్యమంతయు వినియోగించి యామెమెల్లగా, "జాలిగుండెవారు కొందఱైనను ఉగాదిదేవత పిల్లలగుఱించి—"

"ఏమీ, జాలిపడియుందురా!......అయ్యో! భగవంతుఁడా!"

"ఏమీ, జాలిపడియుందురా? నాపిల్లలగురించియు వారి తల్లిని గురించియు, నానాజాతులవారును జాలిపడవలసిన యవస్థ తటస్థించినదా? అయ్యో! భగవంతుఁడా!"

భారతి తొందరగా, "రండు, మఱిరొట్టెలు చల్లాఱును. మీరు అలసియున్నారు. విశ్రాంతివలన మనోవేగము తగ్గును," అని భర్త భుజముమీఁద చేయివేసి, చెంతఁ గూర్చుండి, "మీరిందునుఁగూర్చి యనవసరచింత పెట్టుకొనకుఁడు. పిల్లలుగాని నేనుగాని తలఁపునఁ బడినయెడల, మాకొఱకే యీపని మీరు పూనుకొన్నమాట జ్ఞప్తికిఁ దెచ్చుకొనుఁడు; అప్పుడు మీరు చేయుచున్నది నీచకార్యముగాక ఘనకార్యమని తోఁచును," అని మనసు కలఁక తేర్చినది.

"రాగములు రెండు నేర్చుకొన్నయెడల, నాటకవేషమునకైన నీకఁ బనికివత్తును," అని యతఁడు నవ్వెను. ఆనవ్వు మఱుపటికంటెఁ జాల ప్రసన్నమైనది. "ఏమైనను ఉగాదిపండుగలోపలఁ బందొమ్మిదిరూపాయలు గడింతును. ఎట్లు గడించిన రూపాయికైనను పదునాఱణాల విలువ తగ్గదుగదా!" అనుచు చేతులు కడుగుకొనుటకై యతఁడు లేచెను.

"మీరిప్పుడు గడింపఁ బోవుచున్న రూపాయలకు విలువనే లేదు," అని భారతి మెల్లగా పలికి, చిఱునవ్వు నవ్వఁబోయి బొల్లిమన్నది.

ఆమె నోదార్చుట వలననే గదాధరునికి మనసు కలఁక పూర్ణముగాఁ బోయెను.

౨

వేణునాథబాబుగారి కుమారునికిఁ బ్రాణముల మీఁదికి వచ్చియున్నదన్న పుకారు షాపులోని మూలలనుండి యామూలకట్టుకొని, తుదకు బొమ్మలమ్ము భాగమునకును వ్యాపించినది. వేణునాథబాబు కాలము మళ్లిన వెనుక వివాహము చేసికొనెను. అతని కొక్కఁడే కొడుకు; అల్లుదొడ్డవాఁడు. ఆబాలుఁ డంతగా బలముగలవాఁడు కాఁడు; అతని శరీరతత్త్వము కడు సున్నితమైనది. ప్రాణములన్నియు నాచిన్నవానిమీఁదనే పెట్టుకొని వేణునాథబాబు కాలము గడుపుచుండెను.

షాపులోని నవుకరులందఱును వేణునాథబాబుగారికిఁ గలిగిన కష్టమునుగూర్చి జాలితో మాటలాడుచుండుట విని, గదాధరునికి విశేషమైనవింత కలిగినది. అరోగ్యుఁడైన యజమానికిఁ గష్టములు కలిగినప్పుడు సేవకులు సంతోషించుటే సహజముగాని, జాలిపడుట యరుదు. వారి యద్భుతప్రవర్తనమునకు హేతువు కనుఁగొనుటకు గదాధరునికి వ్యవధి లేకపోయినది.

పదిగంటలకతఁడు షాపులోనికి వెళ్లఁగానే పని యారంభమయ్యెను. అప్పటికే యనేకులు వచ్చి బయట కనిపెట్టుకొనియుండిరి; తలుపులు తెఱవఁగానే వారందఱును మందగా లోపలికివచ్చిరి. ఉదయమునుండి రాత్రి వఱకును, ఊపిరియైనను తీయుటకు వీలులేని యంత యుక్కిరిబిక్కిరిగా ప్రజలుషాపులోఁ గ్రిక్కిఱిసియుండిరి. తనకున్న యోపిక యంతయు వినియోగింపకున్నయెడల, గదాధరుఁడు పని కొనసాగింపలేకపోయియుండును. జవసత్త్వములన్నియుఁ బూర్తిగా నుడిగి, యతఁడు రాత్రి యిల్లు చేరుకొనుటచేత, పగటి వృత్తాంతములుభారతితోఁ జెప్పుటకైన నతనికి శక్తి చాలకుండెను. ఆవృత్తాంతములు వినవలెనని యామెకును కుతూహలము లేకుండెను. మాఱువేసముతో మగఁడు తమకొఱకు కష్టపడవలసివచ్చెనన్నమాట యా యిల్లాలికి బహుకష్టముగాఁ దోఁచినది.

* * * * *

మూఁడవనాఁడు గదాధరుఁడు బయలుదేఱుచుండఁగా భార్య, "ఈరాత్రి మీరు ఎన్ని గంటలకు వత్తురు? మామూలుగానా, చివరిదినముగనుక నాలస్యమగునా?" అని యడిగినది.

"చెప్పలేను. మామూలు వేళ మించరాదు. ఉగాది కానుకలు కొనవలసిన వారందఱు ఈపాటికే కొనియుందురు; కొందఱుమాత్రము చివరికే యీ పనిని త్రోసివేసి నేటిరాత్రి కొందురట. ఇట్లని యనుభవము

మూలమున షాపులోనివారు చెప్పినారు. నాకొఱకు కని పెట్టుకొనియుండవద్దు. పిల్లలకోసము ఉగాదికానుకలేమైన కొనితెచ్చెదను; అర్ధరూపాయి పెట్టినయెడల మంచియాట వస్తువులు వచ్చును," అని గదాధరుఁ డనెను.

అర్ధరూపాయియు కర్చుపెట్టఁగల స్థితిలోఁ దాము లేమని యామె యెఱుఁగును. అట్లనుటకు మాత్రము, ఆమెకు నోరువచ్చినదికాదు.

"శుభవర్తమానము తెమ్ము," అని యామె భర్తతో పలికినది. శాశ్వతోద్యోగ మేదైనను లభించునన్న లేనిపోని యాశ భార్యకున్నదని యాతఁ డెఱుఁగును. అతనికి మాత్ర మట్టియాశలేశమును లేదు. ఉగాదిపండుగ తరువాత బొమ్మలచెల్లుబడితగ్గి, వేణునాథబాబు షాపులోని యాభాగమునకుఁ బనితగ్గును. ఇతర భాగములలో వ్యవహారజ్ఞానము చాలనివాఁడని యతనికి పనియీయరు.

పండ్రెండు రూపాయిలవఱకే తనకును వేణునాథ బాబు కంపెనీకిని ఋణానుబంధ మని మనస్సులో ననుకొనుచు, గదాధరుఁడు బయటికి వెళ్లెను. పండ్రెండు రూపాయిలతో ఉగాదిపండుగ యారంభ మగుట శుభ సూచకమని యాలోచించుచు భారతి లోనికివెళ్లెను.

* * * * *

బేరములు ప్రారంభము కాక పూర్వము షాపు మేనేజరుతో రెండునిమిషములు మాటలాడుటకు గదాధరుని కవకాశము కలిగినది. గదాధరుఁడనఁగా నెవఁడో యా మేనేజరుకు మొదటినుండియు దెలియును గాని తెలిసినట్లు పైకి నటింపలేదు. శాశ్వతోద్యోగముఁ గూర్చి యెత్తఁగా వేణునాథబాబుగారినే యడుగవలయునని యతఁ డనెను.

నిరాశతో మొగము వ్రేలవేసికొని గదాధరుఁడు నిలిచియుండుట చూచి తోడిపనివాఁ డొకఁడు హాస్యముగా, "ఇదియేమి, ఉగాదిదేవత మొగము చిన్నపోయినది! ఇట్లయిన, కానుకలకు వచ్చు పిల్లలకు సంతోషమెట్లు కలుగును?" అని యులికిపడునటు వెన్ను తట్టెను.

ఇంతలో కొంతమందిపిల్లలు తల్లిదండ్రులతో కలిసి వచ్చిరి. "ఉగాదిదేవతా, ఉగాదిదేవతా," యన్న కేకలతో షాపు ప్రతిశబ్దించినది. కొందఱుపిల్లలు చేరువకు వచ్చి, యుగాదిదేవత తొడుగుకొన్నబట్టలు, వేసికొన్న కుళ్లాయి, పట్టిచూచిరి.

చూచి చూచి, యేడేండ్ల చిన్నవాఁ డొకఁడు, "నీవు నిజమైన యుగాదిదేవతవు కావు," అని గదాధరునితో ననెను. ప్రక్కనున్నవారు కిలకిల నవ్విరి.

ఇట్టిమాటలకు గదాధరుఁడు రెండుదినములైయలవాటు పడియున్నాఁడు. "అబ్బాయీ, ఉగాది దేవత నేనే నేను; సంక్రాంతి పురుషుఁడు నాకడసారి తమ్ముఁడు," అని చిఱునవ్వుతో జవాబు చెప్పెను.

"నేను నమ్మను, నమ్మను. దేవతలకు చెప్పలు మూఁత పడవని బడిలో మా యయ్యవారు చెప్పినారు. నీకనుఱెప్పలు మూఁతపడుచున్నవి. నీవు మా వంటివాఁడవే. రంగు పూసికొని వేషము వేసినావు" అని యాబాలుఁడు నిర్భయముగా వెక్కిరింపసాగెను.

అట్టి వెక్కిరింపుపొందుట గదాధరుని కది ప్రథమము కాదు. అయినను, అతఁడు చిన్నపుచ్చుకొనెను. మొగము వెచ్చపడినది. వేషము విప్పి, విసరి నేలనుగొట్టవలె ననిపించినది.

"ఉగాదిదేవతవు నీవన్న నమ్మకము నాకున్నది," అని సన్నని గొంతుకతో నైదేండ్ల చిన్నది యొకతె జంకుచు నతనిచేయిపట్టుకొని లాగినది.

గదాధరుఁడు వంగి యాపిల్లదానిని ముద్దులాడి, "అమ్మాయీ, ఉగాదిపండుగ నీకు సుఖకరమగునుగాక!" అని దీవించెను. కృతజ్ఞతయే యా దీవనకుఁ గారణము.

"మానాన్నయు నావలెనే నమ్ముచున్నాఁడు. ఏమి, నాన్నా" అని యాబాలిక వెంటనున్న తండ్రివైపు తిరిగినది.

"ఔనమ్మా, సంక్రాంతి పురుషునికి పెద్దన్న; క్రొత్త యమావాస్యకు కొడుకు," అని యామెతండ్రి

గదాధరుని కంతఁ జూచి కన్నుగీటి, "ఉగాది దేవతగారూ,

పండుగ దండాలండి," అని యపహాసగర్భితముగా చేతులు జోడించి సమస్కరించెను. అతఁడు గదాధరునిఁ బూర్వ పరిచితుఁడు; ఒక్కబడిలో సతీర్థ్యుఁడై చదువుకొన్నవాఁడు. ఆనవాలుమాత్రము పట్టలేదు.

వారిరువురును వెళ్లినతరువాత మూఁడునాలుగేండ్ల పిల్లలు కొందఱు గుంపుగావచ్చి చుట్టుకొనిరి. కేవలమును బాల్యమగుటచేత వారు గదాధరుని దేవత్వమును గూర్చి సంశయింపక పూర్తిగా నమ్మిరి. ఆసందర్భమే యయ్యు, ఆపసిపిల్లల విశ్వాసమునకు సంతోషదాయకమైనది.

మధ్యాహ్నము దాఁటిన వెనుక మందలు మందలుగా వందలకొలంది పిల్లలను వెంటఁబెట్టుకొని పలువురు వచ్చిరి; వెళ్లిరి; అమ్మవలసిన యాటవస్తువులు చాల వఱకు తగ్గినవి. సాయంకాలమునుండియు మెఱుపుదీపములు వెలుఁగసాగెను. ఉక్క యధికమైనది. మనుష్య సమ్మర్దమున గాలిలేక యూపిరి సలుపరాకుండెను. షాపు నవుకరులు వేయిచేతులతో విధివిరామము లేకుండ తీవ్రముగాఁ బనిచేయుచుండిరి.

దీపములు పెట్టకముందే, యొక కబురు పుట్టినది: ఆరాత్రి యెనిమిదిగంటలకే షాపు మూసివేయుట జరుగునన్న కబురు, అప్పటికి కొనవలసినవారు షాపులోనందఱు మిగిలియున్నను సరియే. "ఆలాగున వేణునాథబాబుగారి యాజ్ఞ," అని మేనేజరు చెప్పెను. "పది పదునొకండు గంటలవఱకును క్రిందటిసంవత్సరమువలెనే యుండవలసి వచ్చు ననుకొంటిమి. పాపము! వేణునాథబాబుగారి చిన్నవాని కెట్లున్నదో? ఆ కారణముచేతనే కాఁబోలు, షాపు మామూలు కంటె వేగిరముగా మూయించుచున్నారు. భగవత్కటాక్షమువల్ల ఆ చిన్నవాఁడు తేఁకటియుగాదియే కాక, యిట్టియుగాదు లనేకములు చూచుటకు జీవించి యుండును గాక!" అని నౌకరులందఱు నైకకంఠ్యముగఁ బలికిరి.

* * * * *

కొన్న యాటవస్తువులను పిల్లలకుఁ జేతితో నందిచ్చుటే తప్ప, బేరములు తెగఁగొట్టుపని యుగాదిదేవతది కాదు. అయినను, ఏడుగంటలు వేసినతరువాత మరగుజ్జు మొకదాని విలువవిషయమై యొక ముసలమ్మ తగవుపెట్టి గ... కేకలువేయుచు, గదాధరుని యొద్దకు వచ్చినది. షాపువారు చెప్పినవెల మైదణాల తో ... చ... ఏ. అవి షాపులోని నాలుగణాలునరమాత్రమే చేయుననిర... మొసలివలె పట్టుకొనివిడువని యాము... ముస గదాధరునికి చెవులు గియ్యిఁ ... రింగుమనుచుండెను. తాను నేర్చుకొ... యున్నది తప్ప మఱియేమాటయు స... లేదు. ఆలాగున ముమ్మాఱుపలికి నా... బోవుచుండఁగా, మేనేజరు అచ్చటికి ... ఘోషవిని, బేరము నాలుగణాల యా... చేసి, యతఁడు గదాధరుని పనియున్న...

"అయ్యా, క్షమింపుఁడు. నేను ... నిశ్చయముగాచేయలేను. గది గిఱ్ఱున... ఈ ప్రజలు భూతములవలె మనుష్యు... తినుచున్నారు గాని, భూతదయ ... బడరు. అందఱును స్వలాభపరాయ... పుఁడు. నావలన మఱిపనికాదు," అని ... స్వరమునఁ బలికెను.

అతని చెవిలో మేనేజరు "మీరు చెప్పినదంతయు యథార్థమే. ఇంక నీవని చేయవలసిన యవసరములేదు; ముఖ్యముగా మీకు లేదు. గదాధరబాబూ, ఇటువినుడు: వేణునాథబాబు గారి యొద్దనుండి కబురు వచ్చినది. జాగు చేయక మీరు వెంటనే వారియింటికి వెళ్లవలెను. ఇప్పుడున్న వేషముతోనే, అనఁగా ఉగాది దేవత వేషముతోనే. ఆటవస్తువులు కొన్ని గోనెసంచిలో మూట కట్టి యుంచితిని, ఆమూటపట్టుకొని వెళ్లుఁడు. వేణునాథబాబు గారి పెద్దమోటారుబండి మీకొఱకు బయట సిద్ధముగా నున్నది," అని చెప్పెను.

గదాధరుఁడు తన ముఖమువంక వెఱ్ఱివానివలెఁ దేరిపారఁ జూచుచు, "మోటారుమూట కట్టుకొని వెళ్లవలెనా?" అనెను.

"గదాధర బాబూ, అలసి మతి చెదరినట్లున్నావు. తెలివి తెచ్చుకొనుఁడు. ఆటవస్తువుల మూటఁ పట్టుకొని మోటారులో వేణునాథ బాబు గారి యింటికి మీరు వెళ్ల దగ ండు."

రూపాయిలతో నేను వెళ్లను; అక్కడకు నేను వెళ్లను."
సూచకమని యాల
మీరు వెళ్లనను మన్నారో, మీ
* కంతయు నాకుఁబూర్తిగా తెలియును;
బేరములు ప్రక్కఁ జెలియదు. పోల్చుకొనఁ జాలని
మేనేజరుతో రెండు మీరు."
ధరుని కవకాశము
ని, మొదుకు —?"
యా మేనేజరుకు
తెలిసినట్లు పైక నఁ బాబు గారి కుమారుఁడు వాఁబ్బలో
మెత్తఁగా వేసినాడు! ప్రదాకఁడేమా! ఆ యుగాదియని
డనెను. యియును. ఉగాది దేవత నేఁటి రాత్రి

నిరాశతో తెప్పించుకొన్న నను నమ్మకముతోఁ
సలిచియుండుట చూ గము పెట్టినప్పటినుండియు, "ఉగాది
ముగా, "ఇదియేమి, యుగాది దేవత యెప్పుడు వచ్చు?"
నది! ఇట్లయిన, కా ! చీటీ వ్రాసి వేణునాథబాబు గారు
మెట్లు కలుగును?" రు. ఉగాదదేవతిగారి కథ మీరు
చెప్పిన యెడల, బాలుఁడు బ్రదుకుట

కును వీలున్నదని డాక్టరు చెప్పినాఁడట! రెండు, అలస్యమున కు వీలులేదు;" అనిమేనేజరు.

ఒక్క క్షణము గదాధరుఁడు సంశయించినాఁడు. ఆమఱు నిముసమున బయటికి పడిచి వెళ్లి, "సాధ్యాక్కు ప్రయత్నించెదను" అని మోటారు నెక్కెను.

3

మోటారు ఎక్కి గమ్యస్థానమునకు చేరుకొన్న లోపున నేమి జరిగినదో గదాధరునికి తెలియనే తెలియదు. తెఱచియున్న కిటికీలోనుండి చల్లని గాలికొట్టి కొంచెము నిద్ర పట్టినది. మోటారు దిగిన సంగతియు నతనికి జ్ఞాపకము లేదు; రోగి యున్న గది వెలుపట డాక్టరు గదాధరుని భుజము మీఁదఁ జేయివేసి మాటలాడినప్పుడే పూర్తిగా మెలఁకువ వచ్చెను. అంగవస్త్రమును కునికిపాటు.

డాక్టరు—"మీరు ఉపాయముగా జాగరూకతతో మెలఁగవలెను. ఈ యాటవస్తువుల సంచి భుజముమీఁద వేసికొనుటకు మీకభ్యంతరము లేని యెడల, అదియే మంచి పద్ధతి యేమో! ఆవిధముగానే యుగాదిదేవత వచ్చునని పిల్లవాఁడు నిరీక్షించుచున్నట్లున్నది. గదిలోఁ బిల్లవానితప్ప, నితరులెవరున్నను మీరు వారిని జూచి సంకోచపడరాదు. ముఖ్యముగా గమనింపవలసిన విషయమేమనఁగా, మీరు నిక్కమైన యుగాది దేవతనే యన్న నమ్మకము పిల్లవానికి గలుగవలయును. ఆ నమ్మకము కలిగిన యెడలఁ ధైర్యము కలిగి యారోగ్యము చేకూరవచ్చును. నేను జెప్పిన సంగతులన్నియు నవగాహనమైనవా మీకు?" అని యడిగెను.

భుజము మీఁద సంచి పెట్టుకొని, "బోధపడినవి; నాశక్తివంచన లేకుండ మీరు చెప్పినట్లు చేసెదను;" అని గదాధరుఁడు సిద్ధమయ్యెను.

"నిద్రపట్టినదా, పిల్లవాఁడు బ్రదుకుట కవకాశమున్నది. ఆపై భగవంతుఁడున్నాఁడు."

"నన్ను చూచి బెదరు నేమో!"

"... అభయము లేదు. క్రిందటి సంవత్సరము తం డ్రితో పాపు లోనికి వెళ్లి యుగాదిదేవతను చూచిన వాఁడే. ఆటవస్తువులను మంచము ప్రక్క కాళ్ల వైపున బల్లయున్నది. మఱి కాల్చుడు. ఆలస్యమగుచున్నది."

"పిల్లవాని పేరు?"

మెప్పు తెలుపు చూపులతో. "మురళీధరుఁడు. ముద్దుకు మురళీ! యని కుద్దించి పిలుతురు," అని డాక్టరు తలుపు వంక వ్రేలితోఁ జూపించి, తాను వెనుకకు తగ్గెను.

"మఱొక్కసంగతి. ఉగాదిదేవత మీఁది నుండి దిగు నని పిల్లవాఁడు చూచుచున్నాఁడేమో?"

"భేషు! పిల్లల తండ్రి కావలయును," అని డాక్టరు "అందుఁ గూర్చి శంకపడిన యెడల, మీరే సరుదుకొనుఁడు. మీరు కార్యము సానుకూలము చేసికొనవత్తు రన్న నమ్మకము నాకున్నది. వేణునాథబాబు గారికిఁ బుత్రభిక్ష పెట్టుటకే మీరు వచ్చితిరి." అనెను.

గదాధరుఁడు కన్నులు బాగుగాఁ దుడుచుకొని, ...కొని, యుచ్ఛ్వాసనిశ్వాసములు సమము ...ట్లు చూచుకొని, తలుపు మీఁదఁ జేయివే... ...నాథబాబు మీఁదితనపగి యునాని కిష్యుడు ... ప్రాస లేదు. పిల్లవాఁడు జీవించునా మరణించునా?—ఇది యొక్కటియే మనస్సులో నున్న యాలోచన. తనముద్దు బిడ్డఁడు మదనుఁడు తలఁపునఁబడి, లోకమందలి బాలురం దఱు నతనికిఁ బ్రేమింపఁ దగిన వారే యైరి.

చప్పుడు కానీయకుండఁ దలుపు మెల్లఁగాఁ ద్రోసి, గదాధరుఁడు లోనికి జాఱెను.

గది విశాలమైనది. దీపపు వెలుతురు మంచము కాళ్లవైపున మాత్రమే హెచ్చుగా పడుచుండెనుమంచ మునకుఁ గొంచెమెడముగాఁ జీఁకటిలో స్త్రీపురుషులిరువు రొండొరుల చేతులను గట్టిగాఁ బట్టుకొని, కుర్చీలలోఁ గద లిక లేకుండఁ గూర్చుండిరి. ఇరువురును గ్రుంగి యే యున్నారు గాని, పరాధికత యో మఱి యేహేతువో, పురుషుని క్రుంగు హెచ్చుగా నుండెను. వారి వైపున గదాధరుని చూపులొక్క మాత్రమే నిలిచినవి. పగవాఁ డని తానూహించుచున్న యా భాగ్యవంతుని సామీప్య ముకారణమేమియో కాని, యతనికి మనోవైకల్యహే తువు కాలేదు. దిగువ చూపులతో నతఁడు మెల్లగా నెమ్మ దిగా మంచము కాళ్ల యొద్దకు నడిచి వెళ్లి, భుజము మీఁది యాటవస్తువుల సంచి క్రిందికిఁ బదిలముగా దించెను.

మంచముమీఁదఁ గదలిక యన్న మాట లేదు. నిశ్శబ్దముగా బాలుఁడు బాలీసునకానుకొని, వెల్లకిలఁ గాళ్లు చాఁచుకొని యుండెను. ఎత్తు కొఱకు శిరస్సుక్రింద బాలీసు కాక దిండును వేసి యున్నది. నిశ్చలములైనిగ నిగ మెఱయుచున్న పెద్దకన్నులు, రోగము చేత నుప్పిఁడించి జ్వరతీవ్రమున నెఱ్ఱనైయున్న యా చిన్నవాని పలుచని మొగమునంతను నాక్రమించుకొన్నట్లున్నది. ఆ కన్నులు పెట్టి తదేకదృష్టితో నతఁడు క్రొత్తఁగావచ్చిన యుగాదిదేవత వంకఁజూడ సాగెను. ఆ దృష్టియందు వింత తప్ప మఱేమియు లేదు.

సంచిలోనుండి గదాధరుఁడు తాను తెచ్చిన యాటవస్తు వుల నొక్కొక్కటిగా వెలుపటికిఁదీసెను. అవి షాపులోని యొంపుడు బొమ్మలు. బల్లమీఁదఁ బెట్టుటకు ముందు ప్రతి వస్తువును బాలుఁడు స్పష్టముగాఁ జూడఁ గలుగునట్లు

"దీపపువెలుతురునను వానిని పరీక్షించుచున్న ట్లతఁడు నటించెను.

మీఁదికెత్తి, దీపపు వెలుతురునను వానిని బరీక్షించుచు నట్లతఁడు నటించెను. పిల్లవాని చూపు లతనిని తృణమాత్రమును విడువకుండెను. ఆటవస్తువులమీఁది కతని దృష్టులు వెళ్లనేలేదు. ఉగాది దేవతా విగ్రహామే యతని నాకర్షించినది.

తెచ్చిన యాటవస్తువులన్నియు గదాధరుఁడు బల్లమీఁదఁ బేర్చుట యయిన తరువాత, మంచము మీఁదినుండి, "వందనములు" అన్నమాట బలహీనస్వరముతో వచ్చినది.

మాటలాడవలె నన్న గోర్కెతో గదాధరుఁడు రాలేదు. అట్లయిన యెడల, దేవతయన్న నమ్మకము పిల్లవానికిఁ బోవునేమో యని యతని భయము. అయినను, అప్రయత్నపూర్వకముగా మాట లతనినోటినుండి యప్పుడు త్రోసికొని వచ్చినవి. ప్రేమ యుట్టిపడఁ జిఱునవ్వుతో నతఁడు, "మురళీ, నేను తెచ్చిన యుగాది కానుకలు నీకు నచ్చినవనుకొందును. నీకు జబ్బు గనుకఁ పైనుంచి దిగి మొదలఁ జెమ్మగాలి గది లోనికి వచ్చునని తలఁచి, గుమ్మము దారిని వచ్చినాను. ఇచ్చటనే మఱియొంచుక యూఁగ వలయునని యున్నది కాని, నీవంటి పిల్లలు పలువురు నాకొఱకు కాచుకొని చూచుచుందురు. అందుచేత వెళ్లక తీరదు. నేను వెళ్లిలోపల, నామాట యొకటి విందువా? అట్లయిన, సంతోషముతో పోవుదును," అని బాలుని చెంతకు వెళ్లి, "మురళీ, నా మాట విని నన్ను సంతోషపెట్టవా?" అని బతిమాలుచున్నట్లడిగెను.

పిల్లవాని పెదవులు కదలినవి. గదాధరుఁడు వంగి వినఁగా, "ఉగాది దేవతా, నీ మాటతప్పక విందును;" అన్న పలుకు లస్పష్టముగా చెవిని బడినవి.

"అట్లయిన మురళీ, ఇదిగో ఉగాది దేవత; నీతల క్రింది దిండు తీసివేసి," అని మెల్లగా పిల్లవాని దుర్బలశరీరము క్రిందికిఁ జేయిపెట్టి భద్రముగాఁ గొంచెము దిగజార్చి, "ఒకప్రక్కకు నిన్ను మెల్లగాఁ ద్రిప్పి" అని యొత్తిగిలించి "నిన్ను బరుండఁబెట్టును" అని గదాధరుఁడు పిల్లవాని కన్నులు తనచేతివ్రేళ్లతో మూసి, "మురళీ!" పరుండుము. హాయిగా నిద్రపోయి, రేపటి యుగాదికి జ్వరము లేకుండ లెమ్ము. అట్లయిన సంతోషించి, నేను నీకుఁ బ్రతి యుగాదికిఁ గానుకలు తెచ్చుచుందును," అని యూరకుండెను.

"ఉగాది దేవత, నిజమే; అబద్ధము కాదు," అని మూసికొన్న కన్నులతోఁ బిల్లవాఁడు మెల్లగా ననెను.

"నిజమే; అబద్ధము కాదు."

"మానాన్న లాగున, నిజము?"

"మీనాన్న లాగున నిజము."

వెనుకనుండి చెక్కినట్లు చప్పుడు. ఆ తరువాత చాలసేపటివఱకు సంపూర్ణనిశ్శబ్దము.

ఎంతోసేపైన తరువాత, మెల్లగా, కష్టముగా, గదాధరుఁడు వంగియున్న తన శరీరమును దిన్నగనున్నట్లు పయికెత్తి లేచెను. ఒకటి రెండు నిమిషములవఱకును తా నెచ్చటనున్నదియు నతనికిఁ దెలియలేదు. తరువాతఁ దూఁగులాడుచు గదవిడిచి వెళ్లి డాక్టరుతో, "నిద్రపట్టినది" వని గొణఁగి, గబాలున వెనుకకొఱఁగెను.

తెలివివచ్చి చూచుకొనఁగా, గదాధరుఁడు పరున్నది హంసతూలికా తల్పమనఁదగిన పాన్పు. నోటియందు మందువాసన. అప్పుడే, తలుపు తెఱచుకొని డాక్టరు బయటికిఁ బోవుచుండెను.

మంచము ప్రక్క నిద్రలేమిని దెలుపుచున్న వాడు మొగముతో వేణునాథబాబు జాలిచూపులు చూచుచు నిలువఁబడినాఁడు.

"పిల్లవాఁడు నిద్రించుచున్నాఁడా?" అన్నది గదాధరుని మొదటిప్రశ్న.

"మామురళి నిద్రించుచున్నాఁడు. ఇఁక బ్రదుకు దు"నని డాక్టరుగారు చెప్పినారు. భగవంతుఁడు నిన్ను రక్షించునుగాక!" అని కంపితస్వరముతో వేణునాథబాబు జవాబు చెప్పెను.

"మఱి యిఁక నేను మాయింటికి వెళ్లవలయును" అని గదాధరుఁడు లేవఁబోయెను. అఁపఁదలఁచినట్లు వేణునాథబాబు చేయియెత్తి, "కాఫీవచ్చుచున్నది. పాపము!

రాత్రి భోజనము నీకు లేనేలేదు......నాకుఁ దెలిసియున్నయెడల—" అని యేమో యనఁబోయి యూరకుండెను.

ఇరువురును కొంతసేపు మౌనము దాల్చిరి. అటు వెనుక జంకుతో వేణునాథబాబు, "గదాధరా, ఒకప్పుడు మీతండ్రియు, నేనును స్నేహితులము. నీవును—నీవును నాస్నేహితుఁడవు కమ్ము," అనెను.

దానికిఁ బ్రతివాక్యము రాలేదు.

"నీయూహలు నాకుఁ దెలియును. మీ తండ్రి యనంతరము మీయెడల నిరాదరణము చూపియుంటిని. అది—అది పొరపాటే. అయినను దానికిఁ గారణము—ఉహుఁ! అందువిషయమై యేమియుఁ జెప్పను."

"కారణమేమున్నది? భాగ్యముపోయి నీచస్థితిలో మేమున్నాము గనుక—"

"అది కాదు."

"మఱి యేమి?"

"మీతండ్రిమూలమున నా యాస్తిలో సగము పోయినప్పుడు, అది నాకుఁ దగినంత కోపకారణము కాదందువా?"

"మీ యాస్తిగానా?"

వేణునాథబాబు వింతచూపులతో, "ఏమి? మీ తండ్రి యప్పులకు నేను జామీనుగా నున్నసంగతి నీకుఁ దెలియనే తెలియదా? అవి నేను తీర్చుకొనవలసి వచ్చినది. ఈసంగతి మీయమ్మ నీతోఁ జెప్పలేదు కాఁబోలు. వ్యవహారజ్ఞానము చాలక మీతండ్రి—" అని పలుకుచు నాఁగి, "క్షమింపుము. ఈ సంగతి నీ యెదుటఁ దేవలసినది కాదు. ఇది యంతయు నీకుఁ దెలియుననుకొంటిని. ఇంకను నాస్నేహమును నిరాకరింతువా?" అని ప్రార్థనాపూర్వకముగాఁ జేయిచాఁచెను.

గదాధరుఁడు చేయియెత్తి తనచేతిలో నుంచినంత నే యావృద్ధుమంచముపైఁ గూలఁబడి డగ్గుత్తికతో, "మురళి మాకు దక్కిన సంతోషమిప్పుడు కొంతలేనిదైనది. నీమూలమున నేఁడు మరలఁ బుత్రవతియైన తల్లి, తన కృతజ్ఞత తెలుపవలెనని తొందరపడుచున్నది; రమ్మందువా?" అని యడిగెను.

గదాధరుఁడు కన్నులు మూసికొని, యంగీకారసూచకమైన శిరఃకంపము చేసెను.

౪

అప్పుడే భారతీభాయి తలుపుతెఱచి, భర్తవచ్చునేమో యని వీథిలోనికి కనుగుపెట్టినది. ఇంతలో మోటారుబండి యొకటి జట్టునవచ్చి యామెకుఁ బదియడుగులదూరమున నిలిచినది.

వేషముతోడి వింతవిగ్రహము భుజముననున్న సంచితో బండిలోనుండి వెడలివచ్చి, "భారతీ, నేనే; భయపడకుము. ఉగాదిదేవతవేషమున నన్ను మనపిల్లలు చూచి సంతోషింతురని యిట్లు వచ్చితిని. లోనికి రమ్ము; పిల్లలను లేపుదము," అని యింటిలోనికి దారితీసెను.

"ఏమి, యేమి జరిగినది?" అని భారతి యాతురముతో వెంబడించినది.

బండిలోని పెట్టెలు దింపి లోపలఁ బేర్పించిన తరువాత గదాధరదాసు, "భారతీ, శుభవర్తమానము

నీవు కోరిన శ్లో తెచ్చితిని." అని రాత్రికథ యంతయు సవిస్తరముగా వినిపించి, "నేటినుండి నేను వేణునాథబాబు గారి సెక్రిటెరీని. మొదటిలో, నెలకు నాలుగువందల

రూపాయల జీతము. ఇది మాయన మనకిచ్చిన యుగాది కానుక," అని జేబునుండి తన యుద్యోగపత్రము తీసి భార్యచేతఁ బెట్టెను.

భారతి యానందముతోను మంజరీమదనులసంతోషము పదింతలైనను హెచ్చు. ఉగాదిదేవతయై తమ తండ్రి యుగాదికానుకలు తమకొఱకు తెచ్చినాఁడని వారితనిచుట్టును తెయ్యిమని యాడసాగిరి. మంజరికి రకరకములగు గౌనుగుడ్డలు, మదనునికి మంచిమంచి షరాయిలు, కోట్లు, టోపీలు: ఇవి పెట్టెలలోనివి. సంచివిప్పఁగా బయలు దేఱినవి: ఏనుఁగులు, గుఱ్ఱములు, కుక్కలు, ఇత్యాదులైన గాజుబొమ్మలు, బూరలు, చిన్న రెయిలుబండి, చిన్న తుపాకి,―――― వారి యానందమునకు మేర లేదు.

చదువరులారా, ఉగాది కానుకల మహాలయము మీకు, మీపిల్లలకు, నిట్టి యానందమే కలుగును గాక!

క్రొత్త సంవత్సరంబు మీకును, త్వదాప్త
జనులకు సుఖప్రదంబయి జరుగుఁ గాక!
ఇట్టి సంవత్సరంబు లనేకము లిటు
మీఁద మీకుఁ గల్గుతఁ బరమేశు కరుణ!

[ఈ కథకు శ్రీ మానికొండ రామారావుగారు, (బందరు) చిత్రములు వ్రాసిరి]

గుహునియుక్తి

వెలఁగపూఁడి దాసయ్యచౌదరి గారు

వ్యాసకర్త

అల్ల మిథిలాపురంబున కరుగునాఁడు
　　త్రోవఁగంబాడ నీపదధూళి సోఁకి
నాతియై పోయెనయ్యా, నా నావకూడ
నీపదరజంబు సోఁకుట నెలఁత యగునో?

కాకయేమిటు నటులీవు లెఱుఁగలేవొ?
నమ్మరాదయ్య, లక్ష్మణా నమ్మరాదు
దోసఁగు గలగయ్య, నీపాద ధూళియందు
నిల్లు నలిగిన దొక్క పేదవాఁ డొకఁడు.

సర్వమెఱిఁగిన వేదాంత చక్రవర్తి
జనకుఁడే నీవివాహపు సమయమందు
సంశయాపన్నుఁడై నీదు చరణములను
గడుగ బంగారుపళ్ళెంబున గడిగినాఁడు

తమదు సర్ధాంగలక్ష్మి యగు తల్లి సీత
యనుదినంబును మీదు పాదాబ్జములను
గడుగుచుండుటకును గల కారణంబు
సంశయముఁ బొందుటే కదా, సత్యమరయ!

ఇన్ని యెఱిఁగినవాఁడ నిన్నివిధములఁ
బదములఁ గడుగఁగనీక పడవమీఁది
కెక్కఁగా నిత్తునయ్య, యో యినకులేంద్ర!
జీవనాధారమియ్యది చెడినపిదప

నిన్ననిన ఫల మిసుమంత యున్నదయ్య?
దీనుఁడను నాదు ప్రార్థన తెలిసి గొలిచి
పాదములనిమ్ము కడిగెద, భక్తవర్ధ
రమ్యగుణసాంద్ర, శ్రీరఘురామచంద్ర!